జిల్లా క్రీడాకారులు రంజీకి ఎదగాలి

- **ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 8 : క్రికెట్‌లో జిల్లా క్రీడాకారులు రంజీకి ఎదగాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బోయపల్లి సమీపంలో ఎండీసీఎం మైదానంలో ఎన్ఆర్ఐ రామచంద్రరెడ్డి ఆర్థిక సాయంతో నిర్మించిన డ్రెసింగ్ రూమ్‌ను ఎమ్మెల్యే యెన్నం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను క్రికెటర్‌నని, హెచ్‌సీఏ రాష్ట్రస్థాయి, యూనివర్సిటీ టోర్నీలు ఆడానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి క్రీడాభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తారని పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు అన్నివిధాలా ప్రొత్సాహం అందిస్తామన్నారు. జిల్లా నుంచి కనీసం ముగ్గురు క్రీడాకారులు రంజీకి ఎదగాలన్నారు. మహబూబ్‌నగర్‌లో మల్టీక్రీడామైదానం ఏర్పాటు కృషి చేస్తామన్నారు. ఎండీసీఏ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎండీసీఏ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, హెచ్‌సీఏ సెక్రటరీ దేవ్‌రాజ్, ఉపాధ్యక్షుడు సర్దార్‌దల్జీత్‌సింగ్, ట్రెజరర్ శ్రీనివాస్‌రావు, కౌన్సిలర్ సునీల్‌అగర్వాల్, ఎండీసీఏ సెక్రటరీ రాజశేఖర్, సభ్యులు లక్ష్మీకాంత్‌రావు, రాజేందర్‌రెడ్డి, చంద్రకుమార్‌గౌడ్, సురేశ్‌కుమార్, వెంకటరామరావు, కృష్ణమూర్తి, గోపాలకృష్ణ, అబ్దుల్ మన్నాన్, ఎండీసీఏ కోచ్‌అబిద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ఉచిత ప్రయాణంతో మహిళలకు లబ్ధి

ఉచిత ప్రయాణం వల్ల మహిళలకు లబ్ధి చేకూరుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బోయపల్లిగేట్ సమీపంలోని విష్ణు కన్వెన్షన్ హాల్‌లో ఐఎన్టీయూసీ అనుబంధ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ) మహబూబ్‌నగర్ రీజియన్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్టీసీ ప్రజల ఆస్తి అని, ఆ ఆస్తిని ఆక్రమణకు గురికాకుండా చూస్తామని, ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉంటామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి సంస్థను బలోపేతం చేయాలన్నారు. అనంతరం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమూద్, కార్యదర్శి రాజిరెడ్డి, మల్లేశ్‌గౌడ్, గోపాల్, నాయకులు విజయబాబు, సాయిరెడ్డి, బాల య్య, అహ్మద్‌ఖాన్, పాషా, ఒబేదుల్లాకొత్వాల్, అమర్, రాజేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ 10శాతం బియ్యం చెల్లించాలి

- **వీసీ ద్వారా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

మహబూబ్‌నగర్, జనవరి 8 : కస్టమ్స్ మిల్లింగ్ రైస్‌కు సంబంధించి ఈ వానకాలంలో చెల్లించాల్సిన సీఎంఆర్ 10శాతం బియ్యాన్ని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ రవినాయక్‌తో మాట్లాడారు. సీఎంఆర్ రైస్ 90శాతం పూర్తి చేసినప్పటికీ మిగిలిన 10శాతం పూర్తి చేయాలన్నారు. యాసంగి సీఎంఆర్‌ను సైతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ప్రత్యేకంగా అభినందించారని, ఈనెల 17 నాటికి అన్ని దరఖాస్తులు ఆన్‌లైన్ చేయడం పూర్తికావాలన్నారు. మిల్లులపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, సీఎంఆర్ వెంటనే వచ్చేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, శిక్షణ ఎస్పీ చిత్తరంజన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అధికారులు ప్రవీణ్, శ్రీనివాసులు ఉన్నారు.

ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించాలి

మహబూబ్‌నగర్, జనవరి 8: ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జి.రవినాయక్ ప్రజాఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ మండల స్థాయిలోనూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ద్వారా స్వీకరించిన డేటా ఆన్‌లైన్ నమోదు నాణ్యతగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించాలన్నారు. రేపటిలోగా అన్ని ఫిర్యాదులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, డీఆర్‌డీవో యాదయ్య, జెడ్పీసీఈవో జ్యోతి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ఉన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

మహ్మదాబాద్, జనవరి 8 : మండలంలోని జంగంరెడ్డిపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గండీడ్, మహ్మదాబాద్ మండలాలను వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు మండల అభివృద్ధి కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్ నాయక్, తాసీల్దార్ నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, జంగంరెడ్డిపల్లి సర్పంచ్ హన్మంతు, ఎంపీటీసీ బాల య్య, నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

విద్యార్థులకు భవిష్యత్‌పై లక్ష్యం ఉండాలి

- **అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్**

పాలమూరు, జనవరి 8 : మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న హరహర ఫంక్షన్‌హాల్‌లో సోమవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని చెప్పారు. ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అందుకు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం డీఈవో రవీందర్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ముందు నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సమష్టి కృషితో పదో తరగతి విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. అనంతరం వందేమాతం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ధర్మాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, గ్రామీణ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు వెంకటేశ్వరమ్మ, ఎండీ.ఖాజా రవీందర్‌గౌడ్, ఎండీ. రహమాన్‌ఉష, వెంకటమ్మ, మండల విద్యాశాఖ అధికారి జయశ్రీ, నిపుణులు టీఎన్.శ్రీధర్, మంజుల, ఫసియొద్దీన్, సుధాకర్, మోహన్‌రెడ్డి, చక్రవర్తిగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేరణ సదస్సులో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్

డాటా ఎంట్రీ పకడ్బందీగా ఉండాలి

మూసాపేట(అడ్డాకుల), జనవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ తప్పులు లేకుండా పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఆదేశించారు. అడ్డాకుల మండల ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీని ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటిలో ఇప్పటి వరకు గ్రామాల వారీగా ఎన్ని ఆన్‌లైన్ చేశారనే విషయంపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్‌లైన్ నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఘన్సీరామ్, ఎంపీటీవో మంజుల, ఎంపీవో శ్రీదేవి, డిప్యూటీ తాసీల్దార్ స్వప్న పాల్గొన్నారు.

గడువులోగా పూర్తి చేస్తాం

బాలానగర్, జనవరి 8 : మండల వ్యాప్తంగా 37 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో 11,900 దరఖాస్తులు స్వీకరించామని తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతోపాటు ఏకలవ్య గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు సుమారుగా 2,100 అప్లికేషన్లు పూర్తయిందని, గడువులోగా ఆన్‌లైన్‌ను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

చకచకా ఆన్‌లైన్ నమోదు

భూత్పూర్, జనవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో మున్ని తెలిపారు. సోమవారం కార్యాలయంలో ప్రత్యేకంగా కంప్యూటర్లను ఏర్పాటు చేసి, ఆపరేటర్లను సైతం తీసుకొని దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. గడువులోగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో విజయకుమార్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

రాజాపూర్, జనవరి 8 : మండలంలోని తిర్మలాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా సురక్ష పోలీస్ ఆధ్వర్యంతో విద్యార్థులకు ఆటపాటలతో చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం కల్పించిన ప్రతి చట్టంపై అవగాహన కల్గిండాలని, సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అనంద్, సుధాకర్, సురక్ష పోలీస్ బృందం సభ్యులు, ఇన్‌చార్జి హెచ్‌ఎం సుందర్‌పాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టుదలతో కృషి చేస్తే మంచి ఫలితాలు

జడ్చర్లటౌన్, జనవరి 8 : లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేస్తే ఉత్తమ ఫలితాలుంటాయని సైకాలజిస్ట్ శ్రీనివాస్ అన్నారు. బాదేపల్లి బాలుర జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ శ్రీనివాస్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పదోతరగతి విద్యార్థులు పాటించాల్సిన మెళకువలు, జ్ఞాపకశక్తి పెంచుకోవడంపై వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు గోవింద్ నాయక్, అబ్దుల్‌అలీం, విష్ణువర్ధన్‌రెడ్డి, అరుణ, ఇబ్రహీం, జంగయ్య, రషీద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ను సందర్శించిన విద్యార్థులు

జడ్చర్లటౌన్, జనవరి 8 : జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం షాద్‌నగర్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ను సందర్శించారు. టీఎస్‌కేసీ, ఫిజికల్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో 33మంది విద్యార్థులు వైజ్ఞానిక యాత్రకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇస్రో శాటిలైట్స్ పనిచేసే విధానం, పీఎస్ఎల్వీ గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు ఉదయ్‌కుమార్, మంజుల, ఆర్. రమాదేవి, టీఎస్‌కేసీ సభ్యుడు ప్రతాప్ పాల్గొన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సందర్శనతో విద్యార్థులకు శాటిలైట్స్, పీఎస్ఎల్వీపై అవగాహన కల్పించేందుకు వైజ్ఞానిక యాత్రకు తరలించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పియ చిన్నమ్మ తెలిపారు.

సెన్సింగ్ సెంటర్‌లో విద్యార్థులు

వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ మద్దతివ్వాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 8 : ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతివ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మల్లెపోగు శ్రీనివాసులు, జంబులయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీతో మాట్లాడి ప్రకటన చేయిస్తామని ప్రచారం చేసి, ఎన్నికల తరువాత అసెంబ్లీ సమావేశంలో మాట్లాడలేదన్నారు. తర్వాత అనేకమార్లు ప్రధాని మోదీని కలిసినప్పటికీ వర్గీకరణ అంశం లేవనెత్తకపోవడం మాదిగలను విస్మరించడమేనని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణపై మాదిగ, ఉపకులాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఉమ్మడి జిల్లాస్థాయి సదస్సు నిర్వహిస్తామన్నారు. మాదిగలు, ఉపకులాలు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నరేశ్, కృష్ణ, యాదయ్య, రాజు, రమేశ్, నర్సింహ, వెంకటసాయి, చిన్న, కృష్ణ పాల్గొన్నారు.

కొబ్బరికాయల అమ్మకానికి వేలం

జడ్చర్ల, జనవరి 8 : మండలంలోని గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయల అమ్మకాలు, కొబ్బరిచిప్పల సేకరణకు గానూ సోమవారం వేలం నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేలం నిర్వహించగా కొబ్బరి కాయల అమ్మకాలకు సంబంధించి గంగాపూర్ గ్రామానికి చెందిన జంగయ్య రూ.5.7 7లక్షలకు, కొబ్బరిచిప్పల సేకరణకు గానూ అల్లీపూర్ గ్రామానికి చెందిన అంజన్న రూ.2,1 1,016లకు వేలంలో దక్కించుకున్నాడు. కా ర్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు ఉన్నారు.

ఆధార్ కేంద్రాల వద్ద రద్దీ

మక్తల్ టౌన్, జనవరి 8: ఆధార్ కార్డులో పేర్ల నమోదు, మార్పులు, చేర్పుల కోసం మక్తల్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆధార్ సెంటర్ల వద్ద రద్దీ నెలకొంది. మక్తల్ ఐకేపీ కేంద్రం వద్ద సోమవారం ఉదయం తాసీల్దార్ సువర్ణరాజ్ ఆధార్ తాత్కాలిక కేంద్రాలు మూడింటిని ప్రారంభించారు. వెంటనే అక్కడ జనాలు అధిక సంఖ్యలో గుమిగూడారు. అధికారులు స్పందించి మరిన్ని తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రద్దీ లేకుండా చూడాలని కోరుతున్నారు. నేటి నుంచి 12వ తేదీ వరకు ఆధార్ కేంద్రాలు పనిచేయనున్నాయి.

దరఖాస్తులకు ఆహ్వానం

పాలమూరు, జనవరి 8 : మహబూబ్‌నగర్ రాంరెడ్డిగూడెం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతిభ సీవోఈ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు ఎం పీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వాణిశ్రీ తెలిపారు. వివరాలకు www.ts wris.ac.in, http://tsswreisjc.cgg. gov.in//లను సంప్రదించాలని కోరారు.

గురుకులాల దరఖాస్తు గడువు పొడిగింపు

పాలమూరు, జనవరి 8 : మహబూబ్‌నగర్ రాంరెడ్డిగూడ గురుకులంలో వచ్చే సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థుల దరఖాస్తు గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ వాణిశ్రీ తెలిపారు. 202 3-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని తెలిపారు. అలాగే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11న పరీక్ష నిర్వహించి, మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం ప్రవేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివరాలకు www.tgcet.cgg. gov.in , టోల్‌ఫ్రీ 180042545678 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

డబుల్ ఇండ్లపై విచారణ షురూ

మహబూబ్‌నగర్, జనవరి 13 : ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, డబుల్ బెడ్రూం ఇండ్ల ఆక్రమణపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం అడుగువేసింది. పట్టణంలోని ఏనుగొండ వద్ద ఉన్న డబుల్‌బెడ్రూం ఇండ్లపై విచారణ కమిటీ అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. ఇండ్ల ఆక్రమణలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని చెరువు శిఖం, ఇతర ప్రభుత్వ స్థలాలు, డబుల్‌బెడ్రూం ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు ఉన్నారు.

బాబోయ్.. దొంగలు

ఊట్కూర్, జనవరి 8 : మండలకేంద్రంలో దొంగలు సంచరిస్తున్నారనే వార్తలు ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వరుసగా మూడు రోజులుగా పెద్దపీర్లగడ్డ, గాంధీనగర్ కాలనీల్లో అర్ధరాత్రి ఇంటితలుపులు తడుతున్నట్లు పలువురు గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తమకు రక్షణ కల్పించాలని కోరుతూ కాలనీప్రజలు ఎస్సై గోకారిని కోరారు. స్పందించిన ఆయన సర్పం చ్ సూర్యప్రకాశ్‌రెడ్డితో కలిసి ఆదివారం రాత్రి ఆయా కాలనీల్లో గస్తీ చేపట్టారు. దొంగల సం చారం విషయమై ఆరా తీశారు.

అధికారులు సమయపాలన పాటించాలి

- **నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష**

నారాయణపేట, జనవరి 8: అధికారులు విధుల్లో సమయపాలన పాటించాలని కలెక్టర్ శ్రీహర్ష సూచించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు కేసుల వివరాలు, ఆర్టీఐ కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను మూడు రోజుల్లోగా సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. జనవరి ప్రారంభం నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ వేయాలని చెప్పారు.

దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలి

మక్తల్ టౌన్, జనవరి 8: ఓటరు జాబితా సవరణల దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. సోమవారం నర్వ మండలం, యాంకిలో పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్, గొల్లపల్లి గ్రామాల్లో బీఎల్వోలు తీసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీలోగా అన్ని దరఖాస్తుల ఎంట్రీ పూర్తి చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాసీల్దార్ సువర్ణరాజ్, ఎంపీటీసీ బలరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

గొల్లపల్లిలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ప్రతి టీచర్ శాస్త్రవేత్తగా ప్రతిబింబించాలి

పాలమూరు, జనవరి 8 : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా అకాడమీ డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ సహకారంతో జిల్లా సైన్స్ మ్యూజియంలో మూడు రోజులు నిర్వహించిన బయోలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ టీచర్ల హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్ ఎక్స్‌పెరిమెంటల్ శిక్షణ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఈవో రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రతి సైన్స్ టీచర్ తన బో ధనలు ప్రయోగాలను కచ్చితంగా చేసి చూపాలన్నారు. దీంతో విద్యార్థులకు ఆదర్శవంతమై న ఉపాధ్యాయుడిగా నిలబడాలని సూచించా రు. అలాగే రేపటి నుంచి ట్రైనింగ్ పొందిన పా ఠశాలల్లో మీ చేత విద్యార్థుల నుంచి అద్భుతమైన ఫలితాలను రాబట్టాలని గుర్తు చేశారు. అలాగే విద్యార్థులు ప్రయోగాలు చేసే సమయంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా నేర్చుకునే లా ఉండాలన్నారు. ఇంత అద్భుతమైన సైన్స్ మ్యూజియం రాష్ట్రంలో ఎక్కడా లేదని, దీనిని పాఠశాలల ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రయోగాల విజ్ఞానాన్ని అందించిన టెక్ మహీంద్రా అకాడమీ ప్రతినిధులు స్రవంతి, సత్యానంద్‌ను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, బయోలాజికల్ ఫోరం బాధ్యులు జనార్దన్‌రెడ్డి, శ్రీకాంత్, నరసింహులుగౌడ్, ఆనంద్, రమాదేవి ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

రాజాపూర్, జనవరి 8: మండలంలోని ముదిరెడ్డిపల్లి పంచాయతీ కార్మికురాలు ఆకస్మికంగా మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన బుడ్డమ్మ కొత్త పంచాయతీరాజ్ చట్టం వచ్చినప్పటి నుంచి పారిశుద్ధ్య కార్మికురాలుగా పని చేస్తోంది. సోమవారం పనికి బయలుదేరుతుండగా అకస్మాత్తుగా ఇంట్లోనే కుప్పకూలిపోయి, మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుడ్డమ్మ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని యువకుడి మృతి

భూత్పూర్, జనవరి 8: మండలంలోని పోతులమడుగు స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై వాహనం ఢీకొని గుర్తు తెలియని యువకుడు దుర్మరణం చెందాడు. సోమవారం కాలినడకన రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. రోడ్డుపై తీవ్రగాయాలతో పడి ఉన్న యువకుడిని పోలీసులు 108అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని, కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మృతుడి వయస్సు 30-35ఏండ్లు ఉంటుందని, ఆచూకీ తెలిసిన వారు 87126 59350ను సంప్రదించాలని తెలిపారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్, జనవరి 8 : జడ్చర్ల రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి(30) మృతిచెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు జడ్చర్ల రైల్వేస్టేషన్ పరిధిలోని దర్గా వద్ద రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన రైల్వే సిబ్బంది సోమవారం మహబూబ్‌నగర్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబ్‌నగర్ మార్చురీకి తరలించారు. శంషాబాద్ నుంచి మహబూబ్‌నగర్‌కు సంబంధించిన టికెట్ మృతుడి వద్ద లభించినట్లు రైల్వేహెడ్‌కానిస్టేబుల్ కృష్ణ తెలిపారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని రైలు కిందపడి అతను మృతిచెందినట్లు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

మెడికల్ షాపు సీజ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 8: నిషేధిత ఔషధాలు విక్రయిస్తున్న మెడికల్ షాపును సీజ్ చేశామని, విక్రేతపై కేసు నమోదు చేశామని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఔషధ నియంత్రణ అడిషనల్ డైరెక్టర్ దినేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం డ్రగ్ కంట్రోల్ ఏడీ దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి జిల్లా కేంద్రంలో పలు ఔషధ దుకాణాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పాలకొండలోని న్యూ లైఫ్ కేర్ క్లినిక్‌లో దాడులు నిర్వహించగా, అనుమతి లేకుండా ఎక్కువ మోతాదు గల ఔషధాలు తనిఖీలో బయటపడ్డాయి. 36 రకాల మందులు యాంటిబయాటిక్స్, స్టరాయిడ్స్‌తో పాటు పలు రకాల డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. రూ.95వేల మందులు సీజ్ చేసి, మురహరి అనే వ్యక్తిపై డ్రగ్స్ కంట్రోల్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈదాడుల్లో మహబూబ్‌నగర్, జడ్చర్ల డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్‌కే రూబీయా, రాఫీ షేక్ ఉన్నారు.

అయోధ్యకు ఆహ్వానం

మక్తల్, జనవరి 8: అయోధ్యలో ఈనెల 22న నిర్వహించతలపెట్టిన రాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహగౌడ్‌ను ఆహ్వానించారు. సోమవారం అయోధ్య రాములవారి పాదాల వద్ద ప్రత్యేకంగా పూజించిన అక్షంతలను హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, కార్యదర్శి పండరీనాథ్, బాలస్వామి, వాణి సుకుబాయ్ ఉన్నారు.

రైతుబంధు, రైతుబీమా ఎప్పుడిస్తరు?

ఊట్కూర్, జనవరి 8: రైతులకు రైతుబంధు, రైతుబీమా పైసలు అందక ఇబ్బందులు పడుతున్నారని.. వారి ఖాతాల్లో డబ్బులు ఎప్పుడు జమ చేస్తారని పలువురు ఎంపీటీసీ సభ్యులు మండల వ్యవసాయ శాఖ అధికారి గణేశ్‌రెడ్డిని ప్రశ్నించారు. సోమవారం ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఏవో గణేశ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో యాసంగికి 3,700 మంది రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేశామని, ఇంకా 15వేల మందికి డబ్బులు జమ చేయాల్సి ఉందన్నారు. రైతుబీమా కోసం మొత్తం 27 దరఖాస్తులు అందగా, 16మందికి రూ.5లక్షల చొప్పున ఖాతాల్లో జమ చేశామన్నారు. వివిధ కారణాల చేత 11 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచామని తెలిపారు. ఈక్రమంలో చిన్నపొర్ల ఎంపీటీసీ సభ్యుడు రవిప్రసాద్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రెహమాన్ కలుగజేసుకొని రైతుబంధు అందకపోవడంతో రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని, దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. స్పందించిన ఏవో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, ఎంపీడీవో రమేశ్‌కుమార్, సర్పంచులు సూర్యప్రకాశ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాణిక్యమ్మ, ఎంఈవో వెంకటయ్య, పీహెచ్‌సీ వైద్యురాలు భవాని, సూపరింటెండెంట్ కొండన్న పాల్గొన్నారు.

గంజాయి బ్యాగ్ లభ్యం

జడ్చర్లటౌన్, జనవరి 9 : జడ్చర్ల మండ లం బూరెడ్డిపల్లి శివారు 44జాతీయ రహదారిపై ఎఫ్‌సీఐ గోదాం సమీపంలో గంజాయి ఉన్న బ్యాగ్ లభ్యమైనట్లు జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు తెలిపారు. గోదాం వద్ద బ్యాగ్ ఉండటాన్ని గోదాంలో పని చేసే కార్మికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ రమేశ్‌బాబు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బ్యాగ్‌లో దాదాపు కిలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పక్కనే తూకం కంటా ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గంజాయి విక్రయాలు చేస్తున్న వారు ఇక్కడ బ్యాగ్ వదిలి వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జనవరి 8 : చిన్నచింతకుంట మండలం సీతారాంపేటకు చెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి సోమవారం మన్నె వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. ఈ విషయం తెలిసిన ఎస్సై శేఖర్ ట్రాక్టర్లను ఆపి, ట్రాక్టర్లు, వ్యక్తులపై కేసు నమోదు చేసిన ట్లు ఎస్సై తెలిపారు.

తాసీల్దార్‌కు వినతి

మహ్మదాబాద్, జనవరి 8 : మండల కేంద్రంలో రాంకొండ కాలనీలో 386 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు సోమవారం తాసీల్దా ర్ యేసయ్యకు వినతిప్రతం అందించారు. భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో నర్సింహులు, తిర్మలేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

డిప్యూటీ తాసీల్దార్‌కు సన్మానం

మూసాపేట(అడ్డాకుల), జనవరి 8 : అడ్డాకుల డిప్యూటీ తాసీల్దార్ శ్రీనివాసులుకు సోమవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించారు. తాసీల్దార్ ఘన్సీరామ్, సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు వేర్వేరుగా సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షనిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no:
7075448813

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794